విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ఘనంగా నందికంటి శ్రీధర్ పుట్టినరోజు వేడుకలు



అల్వాల్: మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం బీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అల్వాల్‌లో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి నివాసం వద్ద కేక్‌కట్ చేసి వేడుకలు చేశారు.

◆ సుభాష్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. వృద్ధాశ్రమంలో అల్పాహారం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. నాయకులు పవన్‌కుమార్, శ్రీనివాసులు, సూర్యప్రకాష్‌రెడ్డి, డోలి రమేష్, శంకర్, రాజు తదితరులున్నారు.

మల్కాజిగిరి: సఫిల్‌గూడలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు వి.శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. అనంతరం ప్రభుత్వ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు వెంకన్న, మురుగేష్, చిన్నాయాదవ్, గుత్తి చందు తదితరులున్నారు.

లడ్డూ వేలం

బోడుప్పల్: చెంగిచర్ల 1వ డివిజన్ పరిధిలోని అరవిందనగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి లడ్డూను వేలం వేయగా.. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాసాలకు మార్‌యాదవ్ రూ.71వేలకు దక్కించుకున్నారు.

సమీకృత మార్కెట్

పూర్తయ్యేదెప్పుడో ?

సుమారు రూ.7.5 కోట్లతో నిర్మాణం, నిలిచిపోయిన పనులు



మేడిపల్లిలో ఫిల్లర్ల దశలోనే నిలిచిపోయిన మార్కెట్ నిర్మాణ పనులు

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లిలో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.7.50 కోట్లతో సమీకృత ఇంటిగ్రేటెట్ నాన్‌వెజ్ మార్కెట్‌ను 2022 ఫిబ్రవరిలో పనులకు శంకుస్థాపన చేశారు. నాలుగేళ్లు గడుస్తున్నా.. 40 శాతం మేరకే పనులు జరిగాయి. అసంపూర్తిగా ఉన్న మార్కెట్ నిర్మాణ పనులపై పీర్జాదిగూడ మున్సిపల్ అధికారులను వివరణ కోరగా.. నిధుల కొరత కారణంగా పనులు చేపట్టలేక పోతున్నామని చెబుతున్నారు.

◆ నగర పాలక సంస్థలో వారాంతపు సంతలను సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో ఇంటి వద్దకే కూరగాయల మార్కెట్లు రావడంతో లక్షలాది రూపాయలు వెచ్చించి మార్కెట్‌ను నిర్మిస్తే నగర ప్రజలకు ఉపయోగకరంగా లేదని పలువురి వాదన.

◆ 2015లో రూ.కోటితో ఇదే స్థలంలో రైతు బజార్ నిర్మిస్తే ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. వీటివల్ల ప్రజాధనం వృథా అవుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం రైతుబజార్‌లో పోలీసు తనిఖీల్లో పట్టుబడిన వాహనాలకు నిలయంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

◆ నిలిచిపోయిన పనులను పూర్తిచేసి మినీ ఫంక్షన్ హాల్‌ను నిర్మిస్తే మేడిపల్లిలోని పేదలు, మధ్య తరగతి ప్రజలకు పెళ్లిళ్లు, శుభకార్యాలు ఉపయోగకరంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

మినీ ఫంక్షన్‌హాల్‌ను ఏర్పాటు చేయండి



సమీకృత మార్కెట్ నిర్మాణం పేరుతో కాలయాపన, ప్రజాధనం వృథా అవుతోంది. దీనితో స్థానిక ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదు. మినీ పంక్షన్‌హాల్‌గా మారిస్తే పేదలకు ఉపయోగకరంగా ఉంటుంది.

– రాజుయాదవ్, కాంగ్రెస్ నేత

ప్రజలకు ఉపయోగపడే భవనాలు నిర్మించాలి



గత ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని కోట్లాది రూపాయలతో సమీకృత మార్కెట్ నిర్మాణానికి ఏర్పాటు చేసింది. పక్కనే వీరాంజనేయ స్వామి దేవస్థానం ఉందని, నాన్‌వేజ్ మార్కెట్ నిర్మిస్తే ఆలయంలోకి దుర్వాసన వచ్చే అవకాశం ఉంది. ప్రజలకు ఉపయోగపడే భవనాలను నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలి.

– యాదగిరిగౌడ్, బీజేపీ అధ్యక్షుడు పీర్జాదిగూడ

సకాలంలో పనులను పూర్తి చేస్తాం

మేడిపల్లిలో నిర్మించ తలపెట్టిన సమీకృత వెజ్ నాన్‌వెజ్ మార్కెట్ పనులు ఇప్పటి వరకు రూ.1.30 లక్షలతో 40 శాతం మేర పూర్తి చేశాం. మిగతా పనులకు నిధులను సమకూర్చడంలో జాప్యం జరిగింది. ప్రభుత్వ నిధులు మంజూరు కాగానే నిలిచిన పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం.

– సాయినాథ్‌గౌడ్, డీఈ పీర్జాదిగూడ

కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసే కుట్ర

ఆందోళన చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



ఉప్పల్ చౌరస్తాలో ఆందోళన చేస్తున్న ఎమ్మెల్యే బండారి , రాగిడి లక్ష్మారెడ్డి

ఉప్పల్: సీబీఐ విచారణ పేరుతో తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసి వేసే కుట్ర జరుగుతోందని, కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా పార్టీ పిలుపు మేరకు మంగళవారం ఉప్పల్ చౌరస్తాలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు, నేతలు, కార్పొరేటర్లు వరంగల్ జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టేందుకే సీబీఐ విచారణకు సీఎం రేవంత్‌రెడ్డి అప్పగించారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తుందన్న రేవంత్‌రెడ్డి మాట మార్చి కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి ఎలా..? అప్పగించారని ప్రశ్నించారు. సీబీఐ సహా ఎలాంటి విచారణనైనా ఎదుర్కొంటామని, కాంగ్రెస్, బీజేపీల కుట్రలను తిప్పికొడతామన్నారు. బీఆర్‌ఎస్‌కు కేసులు కొత్త కాదన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, ఉప్పల్ కాప్రా సర్కిల్ బీఆర్‌ఎస్ నేతలు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



పీర్జాదిగూడ బీఆర్‌ఎస్ కార్యాలయం వద్ద..

మేడిపల్లి: తెలంగాణ నేలలో పచ్చని పైరులతో పులకించేలా చేసిన ఘనత కేసీఆర్‌దేనని, తెలంగాణ కలల పంట కాళేశ్వరం అని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో ఆయన పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్‌రెడ్డి, మహేష్‌గౌడ్,మాధవి, రఘుపతిరెడ్డి, మనోరంజన్‌రెడ్డిలతో కలిసి నల్ల బ్యాడ్జీలతో రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణలో లక్షలాది ఎకరాలకు సాగు, తాగునీరు అందుబాటులోకి వచ్చి పంటలు సమృద్ధిగా పండి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. కేసీఆర్‌పై విషం కక్కుతున్న కాంగ్రెస్ నేతలను తెలంగాణ సమాజం గమనిస్తుందన్నారు. సరైన సమయంలో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

పేదల పెన్నిధి వైఎస్సార్



వైఎస్‌ఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

అల్వాల్: పేదల పెన్నిధి దివంగత డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేరెడ్‌మెట్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం మాజీ కౌన్సిలర్ ఎస్ఆర్.ప్రసాద్, ఇందిరా చంద్రశేఖర్, పీసీసీ డెలిగేట్ చంద్రశేఖర్, శ్రీను, జీవన్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ప్రభ, సంతోష్, నర్సింగ్‌రావు, చెన్నారెడ్డి, అధ్యక్షులు రాజలింగం, యాది, ప్రేమ్‌కుమార్, మోహన్, మహేష్, ప్రవీణ్, రాజు, పాషా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: దివంగత సీఎం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు ఆనంద్‌బాగ్ చౌరస్తాలో వైఎస్సార్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు వెంకటేష్‌యాదవ్, సంపత్‌గౌడ్‌లు మాట్లాడుతూ.. వైఎస్సార్ తన పాలనతో ప్రజల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అవిరళ కృషి చేసిన ఘనత వైఎస్సార్‌దేనన్నారు. వినోద్‌యాదవ్, చంద్రశేఖర్, కొండల్‌గౌడ్, ఆశ, రోజారమణి తదితరులున్నారు.

ప్రజల మదిలోనే వైఎస్సార్ సేవలు

మల్లాపూర్: వైఎస్సార్ సేవలు ఇంకా మదిలోనే పదిలంగా ఉన్నాయని, నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. మంగళవారం నాచారం చౌరస్తాలోని వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కృష్ణారెడ్డి, వీఎస్. ప్రకాష్ రెడ్డి, రాంరెడ్డి, రఘు, రమేష్‌గౌడ్, మహేష్‌యాదవ్, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీతో నిలిచిన పేదల ప్రాణాలు

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీతో ఎంతోమంది ప్రాణాలు నిలిచాయని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి కొనియాడారు. మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జోష్, ప్రశాంత్‌కుమార్ తదితరులున్నారు.



నాచారంలో..



నేరెడ్‌మెట్ చౌరస్తాలో..

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు ఓరియంటేషన్

ఉప్పల్: లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం మొదటి సంవత్సరం వలంటీర్లకు ఓరియంటేషన్ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ప్రధాన వక్తగా ఎన్‌ఎస్‌ఎస్ కో- ఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యాసాగర్ హాజరై వలంటీర్లకు ఎన్‌ఎస్‌ఎస్ లక్ష్యాలను వివరించారు. 'నాట్ మీ బట్ యూ' అనే ఎన్‌ఎస్‌ఎస్ మోటోను ప్రతిపాదిస్తూ.. యువత దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని సూచించారు. సేవా దృక్పదం, నాయకత్వం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ జాన్ కలరక్కల్, ప్రోగాం ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్, గణితశాస్త్రం విభాగ అధ్యాపకుడు నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 1.84 కోట్లతో అభివృద్ధి పనులు

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్‌లో రూ.1.84 లక్షలతో అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌ముదిరాజ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. బీరప్పగడ్డ లక్ష్మీనృసింహస్వామి ఆలయం ఎదురుగా డ్రైనేజీ పైపులైన్ పనులు, ధర్మపురి కాలనీ ముఖద్వారం వద్ద డ్రైనేజీ పైపులైన్, సాయి రాంనగర్ కాలనీ వద్ద డ్రైనేజీ పైపులైన్, రాఘవేంద్ర కాలనీ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి పనులను శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిలుకానగర్ డివిజన్‌తో పాటు అన్ని డివిజన్లను అదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. అధికారులు ప్రజా సమస్యల విషయంలో ఎక్కడ అలసత్వం వహించినా.. సహించేది లేదన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. స్థానిక బీఆర్‌ఎస్ నేతలు, జీహెచ్‌ఎంసీ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.



చిలుకానగర్‌లో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీత

విద్యుదాఘాతంతో గాయపడిన వారిని ఆదుకోవాలి

ఉప్పల్: రామంతాపూర్ విద్యుదాఘాతానికి గురైన బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వం ఆదుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే తహసీల్దార్ అందుబాటులో లేనందున ఆర్ఐతో మాట్లాడారు. గాయపడిన జాబితాలో వెంకటరమణను చేర్చాలని అధికారిని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గాయపడిన వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, వారు కోలుకునే వరకు ప్రభుత్వం సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



ఆర్ఐతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కార్పొరేటర్‌కు సన్మానం

మౌలాలి: వినాయక్‌నగర్ డివిజన్‌లోని ఈస్ట్ ఆనంద్‌బాగ్‌కాలనీలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ.. స్థానికులు కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మిని ఘనంగా సన్మానించారు. పార్క్ అభివృద్ధి, బాక్స్ డ్రైనేజీ పనులను పూర్తిచేసి స్థానికులకు ఉపయోగపడేలా చేశారని కొనియాడారు. డీఈ లౌక్య, ఏఈ నవీన్, సూపర్‌వైజర్లు వెంకటేష్, సాగర్‌లను సత్కరించారు. కాలనీ అధ్యక్షుడు షేక్ ముంతిజామ్, ఉపాధ్యక్షుడు నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ప్రతినిధులు రవికుమార్, జైకుమార్, రామకృష్ణ, తులసి, తస్నీమ్‌ఖాన్, బిందు, సౌజన్య తదితరులున్నారు.

ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఉప్పల్: తెలంగాణ మలిదశ ఉద్యమకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని మంగళవారం తెలంగాణ ఉద్యమకారులు ప్రసాద్, కొర్ర కృష్ణనాయక్, చిలుకపాటి పవన్‌కుమార్‌లు ఉప్పల్ తహసీల్దార్ వాణిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు సంక్షేమ పథకంలో భాగంగా 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని వినతిపత్రంలో కోరారు.

అర్హులకు రేషన్ పంపిణీ

3 నెలల తర్వాత తెరుచుకున్న షాపులు

రామంతాపూర్ : ఉప్పల్ సర్కిల్ రేషన్ డివిజన్-2 పరిధిలోని రామంతాపూర్‌లో పలు రేషన్ షాపులు 3 నెలల తర్వాత మంగళవారం తెరుచుకున్నాయి. అర్హులైన వారికి బియ్యం తదితర వస్తువులను పంపిణీ చేశారు. ముఖ్యంగా కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులందరినీ కేవైసీ నమోదు చేసి బియ్యం తదితర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా హబ్సిగూడ, రామంతాపూర్ రేషన్‌షాపుల సంఘం అధ్యక్షుడు సూరం శంకర్ మాట్లాడుతూ.. లబ్ధిదారులందరికీ బియ్యంతో పాటు గోధుమలు, చక్కెర తదితర వస్తువులను పూర్తిస్థాయిలో అందజేస్తామని పేర్కొన్నారు.



రేషన్ తీసుకుంటున్న లబ్ధిదారులు

బొజ్జ గణపయ్యకు జై !

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. మరో వైపు ఆరు రోజులపాటు పూజలు చేసి గణపయ్యలను నిమజ్జనాలకు ఆటపాటలతో తీసుకెళ్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు మండపాల వద్ద ప్రత్యేక పూజల్లో పాలుపంచుకుంటున్నారు. దాదాపుగా కాలనీలు, అపార్ట్‌మెంట్లు, బస్తీల్లో స్వామివారి మండపాల వద్ద భక్తి శ్రద్ధలతో చేస్తున్న సంప్రదాయ నృత్యాలు, నాటక ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ల బృందం



సూర్యనగర్‌లో ఎంపీ ఈటల రాజేందర్



ఆనంద్‌బాగ్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు



చెంగిచెర్లలో వినాయకుడి వద్ద మహిళా భక్త బృందం



గణనాథుడి వద్ద ఉట్టి కొడుతున్న చిన్నారి



ఇందిరానెహ్రూనగర్‌లో..



యాప్రాల్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



ఉప్పల్ డివిజన్‌లో..



బోడుప్పల్‌లో మాజీ మేయర్ అజయ్‌యాదవ్



ప్రత్యేక పూజల్లో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి



కుషాయిగూడలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



పీర్జాదీగూడలో ఆకట్టుకున్న నాటక ప్రదర్శన



మల్లాపూర్ అన్నపూర్ణ కాలనీలో..